42వేల కోట్లు రైటాఫ్

6 నెలల్లో ప్రభుత్వ బ్యాంకులు వదిలించుకున్న రుణాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి 6 నెలల్లో (ఏప్రిల్-సెప్టెంబర్) దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.42,035 కోట్లుగా ఉన్నది. ఈ మేరకు సోమవారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ప్రకటించారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) అత్యధికంగా రూ.8,312 కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి తొలగించిందని లోక్‌సభలో ఓ లిఖితపూర్వక సమాధానంలో మంత్రి పేర్కొన్నారు. ఆ తర్వాత స్థానాల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (రూ.8,061 కోట్లు), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రూ.6,344 కోట్లు), బ్యాంక్ ఆఫ్ బరోడా (రూ.5,925 కోట్లు) ఉన్నాయన్నారు. కాగా, 'రైటాఫ్ అంటే రుణాల రద్దు కాదు. కాబట్టి దీనివల్ల రుణగ్రహీతకు వచ్చే లాభమేమీ ఉండబోదు. రుణాలు తీసుకున్నవారు బ్యాంకులకు బకాయిపడే ఉంటారు. ఆ మొండి బాకీల వసూలుకు బ్యాంకులు రకరకాల పద్ధతుల్లో ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాయి' అని మంత్రి పంకజ్ చౌధరి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇదిలావుంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో వసూలు చేసిన బకాయిల విలువ రూ.37,253 కోట్లుగా ఉన్నట్టు కూడా ఆయన తెలిపారు. ఇక గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.1.14 లక్షల కోట్లుగా ఉన్నది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది రూ.1.18 లక్షల కోట్లుగా ఉండటం గమనార్హం. దీంతో రెండున్నరేండ్లలో ప్రభుత్వ బ్యాంకుల లోన్ రైటాఫ్‌లు రూ.2.74 లక్షల కోట్లపైనేనని తెలుస్తున్నది. వీటిలో ఎక్కువ కార్పొరేట్ల రుణాలే ఉండటం గమనార్హం.

ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

రెవెన్యూ కార్యదర్శిని నియమించిన కేంద్రం

పేరు	: సంజయ్ మల్హోత్రా
వయసు	: 56 ఏండ్లు
చదువు	: ఐఏఎస్ (1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్)
అనుభవం	: 33 ఏండ్లు
ప్రస్తుత హోదా	: కేంద్ర రెవెన్యూ కార్యదర్శి

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి, రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రాను సోమవారం కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆర్బీఐకి ఈయన 26వ గవర్నర్ కానున్నారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగుస్తున్నది. ఈ క్రమంలోనే ఆయన స్థానంలోకి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ మల్హోత్రాను మోదీ సర్కారు తీసుకొచ్చింది. ఈ మేరకు కేబినెట్ నియామకాల కమిటీ లైన్‌క్లియర్ చేసింది. బుధవారం (డిసెంబర్ 11) నుంచి మూడేండ్లపాటు ఆర్బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతల్ని నిర్వర్తించనున్నారు. ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్‌ను పూర్తిచేసిన సంజయ్ మల్హోత్రా.. అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ డిగ్రీని సైతం పొందారు.

33 ఏండ్లలో..

33 ఏండ్ల తన కెరియర్‌లో ఎన్నో ప్రభుత్వ రంగ శాఖల్లో మరెన్నో బాధ్యతల్ని మల్హోత్రా నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిల్లో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు. విద్యుత్తు, ఆర్థిక, పన్నులు, ఐటీ, గనులు తదితర రంగాల్లో సమర్థవంతంగా పనిచేశారు. ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా పనిచేస్తుండగా, అంతకుముందు ఆర్థిక సేవల కార్యదర్శిగా ఉన్నారు. ముఖ్యంగా ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించిన నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరించారు.

నేడు దాస్ పదవీ విరమణ

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మంగళవారం పదవీ విరమణ చేయనున్నారు. రిజర్వ్ బ్యాంక్ 25వ గవర్నర్‌గా 6 ఏండ్లు పనిచేసిన ఆయన.. అప్పటి గవర్నర్ ఊర్జిత్ పటేల్ అనూహ్య రాజీనామాతో 2018 డిసెంబర్ 12న ఈ పదవిలోకి వచ్చారు. 1980 తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి అయిన దాస్.. కేంద్ర ఆర్థిక శాఖలోని వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ క్రమంలోనే 8 కేంద్ర బడ్జెట్లలో భాగస్వాములయ్యారు. ఇక అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగజైన్‌లో రెండుసార్లు టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా దాస్ అగ్రస్థానాల్లో నిలవడం విశేషం.

కేంద్రానికి దన్నుగా..

గవర్నర్‌గా ఊర్జిత్ పటేల్ వైఖరితో ఆర్బీఐ-కేంద్రం మధ్య దూరం పెరిగిన వేళ దాస్‌ను మోదీ సర్కారు తీసుకొచ్చింది. నిజానికి అప్పటికే దాస్ రిటైరైపోయారు. ఈ క్రమంలో తనపై కేంద్ర పెద్దలు పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటికప్పుడు నిలబెట్టుకుంటూపోయిన దాస్.. ఆర్బీఐ మిగులు నగదు నిల్వలను కేంద్ర ఖజానాకు తరలించడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకున్నది. అంతేగాక ఏటా కేంద్రానికి భారీగా డివిడెండ్లనూ అందించారు. గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను ఏకంగా మునుపెన్నడూలేనివిధంగా రూ. 2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను అప్పజెప్పారు. నిజానికి వీటిని వ్యతిరేకించే నాడు ఆర్బీఐ గవర్నర్ పదవికి పటేల్ రాజీనామా చేయడం గమనార్హం. ఇక కరోనా సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను బలపర్చేందుకు వడ్డీరేట్లను బాగా తగ్గించడం, ఆ తర్వాత విజృంభించిన ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు అంతే స్థాయిలో పెంచడం, వృద్ధి-ధరల మధ్య సమస్వయం కోసం సుదీర్ఘకాలం వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచడం దాస్‌కే చెల్లింది. 2016లో పాత పెద్ద నోట్ల రద్దు అంశంలోనూ నాటి ఆర్బీఐ గవర్నర్ పటేల్ కంటే దాసే కీలక పాత్ర పోషించడం విశేషం.

రూపాయి.. బెంబేలు

చారిత్రక కనిష్ఠ స్థాయి 84.86కి విలువ

ముంబై, డిసెంబర్ 9: దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత పరిస్థితి నెలకొనడంతోపాటు దేశీయ ఈక్విటీలు కుదేలవడంతో కరెన్సీ విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఫారెక్స్ మార్కెట్‌లో సోమవారం ఒకేరోజు 20 పైసలు నష్టపోయి నెల కనిష్ఠ స్థాయిని 84.86ని తాకింది. మునుపెన్నడు లేని స్థాయికి పతనమైనట్లు అయింది. డాలర్‌కు అనూహ్యంగా దిగుమతిదారుల, విదేశీ బ్యాంకుల నుంచి డిమాండ్ నెలకొనడంతో ఇతర కరెన్సీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.70 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్స్చేంజ్ రేటు ఇంట్రాడేలో 84.86 కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి కరెన్సీ విలువపై 20 పైసలు కోల్పోయి 84.86 వద్ద ముగిసింది. గత శుక్రవారం 5 పైసలు పెరిగి 84.66 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. ఈ నెల 4న చారిత్రక కనిష్ఠ స్థాయి 84.75ని తాకిన విషయం తెలిసిందే. రూపాయి పతనంతో భారత్ దిగుమతులపై అధికంగా చెల్లింపులు జరుపాల్సి ఉంటుంది.

రోజూ 10 లక్షల స్పామర్స్

గుర్తించిన ఎయిర్‌టెల్ ఏఐ నెట్‌వర్క్

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: తమ కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత స్పామ్ ఫిల్టర్.. రోజూ 10 లక్షల స్పామర్స్‌ను గుర్తించినట్టు సోమవారం భారతీ ఎయిర్‌టెల్ ప్రకటించింది. ఇక గత రెండున్నర నెలల్లో 800 కోట్ల స్పామ్ కాల్స్‌ను, 80 కోట్ల ఎస్ఎంఎస్‌లను కూడా గుర్తించినట్టు ఈ దేశీయ ప్రైవేట్ రంగ టెలికం సంస్థ ఓ ప్రకటనలో పేర్కొన్నది. దీంతో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌పై వచ్చిన కాల్స్‌లో 6 శాతం, ఎస్ఎంఎస్‌ల్లో 2 శాతం స్పామర్లు చేసినవేనని తేలింది. స్పామ్ కాల్స్ చేసింది, అందుకున్నది రెండింటిలోనూ ఢిల్లీ అగ్ర స్థానంలో ఉన్నట్టు సంస్థ వెల్లడించింది. ఢిల్లీ తర్వాత ఏపీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ యూజర్లు స్పామ్ కాల్స్‌ను అధికంగా అందుకున్నారు. ఢిల్లీ తర్వాత ముంబై, కర్నాటకల నుంచి స్పామ్ కాల్స్ ఎక్కువగా వెళ్లాయి. అలాగే ల్యాండ్‌లైన్ ఫోన్ల నుంచే స్పామ్ కాల్స్ అధికంగా వస్తున్నట్టు కనిపెట్టారు. ఎస్ఎంఎస్‌ల విషయానికొస్తే.. గుజరాత్, కోల్‌కతా, యూపీల నుంచి ఎక్కువగా వచ్చాయి. ముంబై, చెన్నై, గుజరాత్ వాసులే లక్ష్యంగా ఇవి వెళ్లాయి. పురుష వినియోగదారులే లక్ష్యంగా 76 శాతం స్పామ్ కాల్స్ వచ్చాయి. ఈ ఏఐ పవర్డ్ సొల్యూషన్‌ను రెండున్నర నెలల క్రితమే ఎయిర్‌టెల్ అందుబాటులోకి తెచ్చింది. కాగా, దీంతో భారతీయ తొలి స్పామ్ ఫైటింగ్ నెట్‌వర్క్‌గా భారతీ ఎయిర్‌టెల్ నిలిచింది. మొబైల్ వినియోగదారులను విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, సందేశాలకు అడ్డుకట్ట వేయాలని టెలికం సంస్థలను టెలికం రంగ రెగ్యులేటర్ ట్రాయ్ ఆదేశించినది తెలిసిందే.

వాహన ధరలు పెంచిన టాటా, కియా

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: వాహన ధరలను మరో రెండు సంస్థలు పెంచాయి. ఇప్పటికే మారుతి, హ్యుందాయ్, మహీంద్రాతోపాటు లగ్జరీ సంస్థలైన మెర్సిడెజ్ బెంజ్, బీఎండబ్ల్యూ తమ వాహన ధరలను 3 శాతం వరకు పెంచగా..తాజాగా ఇదే జాబితాలోకి టాటా మోటర్స్, కియాలు కూడా చేరాయి. ఉత్పత్తి వ్యయం అధికం కావడంతో పాటు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్లనే వాహన ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు ఇరు సంస్థలు ప్రకటించాయి. టాటా మోటర్స్ తన ప్యాసింజర్ వాహన ధరలను జనవరి నుంచి అమలులోకి వచ్చేలా 3 శాతం వరకు సవరిస్తుండగా, అదే కియో వాహనధరలు 2 శాతం వరకు పెంచుతున్నట్టు తెలిపింది.

79 వేల దిగువకు పుత్తడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో పుత్తడి ధర రూ.79 వేల దిగువకు పడిపోయింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి రూ.190 తగ్గిన తులం ధర రూ.78,960కి దిగొచ్చింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.190 తగ్గి రూ.78,650గా నమోదైంది. కానీ వెండి ధరలు పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.350 పెరిగి రూ.93,850 పలికింది. కానీ, హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర స్వల్పంగా రూ.160 పెరిగి రూ.77,780కి చేరుకున్నది. అలాగే 22 క్యారెట్ గోల్డ్ ధర రూ.150 అందుకొని రూ.71,300కి చేరింది. అంతర్జాతీయంగా రాజకీయ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో ఎంసీఎక్స్ మార్కెట్లో బంగారం ధరలు పెరిగినప్పటికీ రిటైల్‌గా మాత్రం తగ్గుముఖం పట్టాయని ఆల్ ఇండియా సరాఫ్ అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,673 డాలర్లు పలుకగా, వెండి 32.19 డాలర్ల వద్ద ఉన్నది.

12 నుంచి ప్యాకాన్-2024 సదస్సు

హైదరాబాద్, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): ప్యాకేజింగ్ రంగం పురోగతి, భవిష్యత్తు అవసరాలపై ప్యాకాన్-2024 పేరుతో ఈ నెల 12, 13 తేదీల్లో హైదరాబాద్‌లో సదస్సు నిర్వహించబోతున్నట్లు సీఐఐ తెలంగాణ ప్రకటించింది. రేపటి ప్రపంచ మార్కెట్ సవాళ్ల కోసం నేటి ఆవిష్కరణలు' అనే థీమ్‌తో ఏర్పాటుచేస్తున్న ఈ సదస్సుకు ఆ రంగానికి చెందిన నిపుణులు, ఆవిష్కర్తలు, వాటాదారులు.. పెరుగుతున్న మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయాల్సిన నూతన ఆవిష్కరణలపై చర్చించనున్నట్లు సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి డీ ప్రసాద్ తెలిపారు. సుమారు 200మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యే ఈ సదస్సులో ప్యాకేజింగ్ రంగానికి చెందిన ఉత్పత్తులను కూడా ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

కలెక్టరేట్ ప్రజావాణికి 104 దరఖాస్తులు

కలెక్టరేట్ ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి

ఖిలావరంగల్, డిసెంబర్ 9: వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 104 దరఖాస్తులు రాగా, అత్యధికంగా రెవెన్యూ శాఖకు చెందిన 54 వినతులు వచ్చాయి. వీటిని అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి స్వీకరించి సంబంధిత అధికారులకు పంపారు. కాగా, పర్వతగిరి మండలం చౌటపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ పుల్లూరి భిక్షపతి డైరెక్టర్‌గా అనర్హుడని ఆర్ఎసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాసు కుమార్ ఫిర్యాదు చేశాడు. అతడిని డైరెక్టర్ పదవి నుంచి తొలగించాలని కోరారు. అలాగే, వరంగల్ జిల్లాలో 20కి పైగా ఆశ కార్యకర్తల నియామకంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రాయపర్తికి చెందిన మాచర్ల ప్రభాకర్ వినతి పత్రం సమర్పించారు. రాయపర్తి పీహెచ్‌సీకి పదోన్నతిపై వచ్చిన జ్ఞానసుందరి ఒక్కొక్కరి వద్ద రూ.లక్ష తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా నియమించారని పేర్కొన్నారు. కాగా, ప్రజల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, డీఆర్డీవో కౌసల్యాదేవి, డీఏవో అనురాధ, డీసీవో నీరజ, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సూపరింటెండెంట్ విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

హమాలీ కూలీ రేట్లు పెంచాలని ధర్నా

పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లను పెంచాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్‌కు సమర్పించారు. ఏఐఎఫ్టీయూ (న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం మాట్లాడుతూ రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలన్నారు. హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం ఈ నెల 21తో ముగుస్తుందని, మళ్లీ ఒప్పందం చేసుకోవాలన్నారు. తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, అధ్యక్షుడు బొర్ర ఆనంద్, నాయకులు రాంచందర్, బీరం రాము, గంటా శంకర్, రొట్టే శ్రీనివాస్, చందర్, మల్లన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శిశువు మృతిపై కుటుంబసభ్యుల ఆందోళన

వరంగల్ చౌరస్తా, డిసెంబర్ 9 : వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతి చెందిందని ఆరోపిస్తూ సీకేఎం దవాఖానలో బాధిత కుటుంబసభ్యులు సోమవారం ఆందోళన చేపట్టారు. బాధితుల కథనం ప్రకారం.. గీసుగొండ మండలం కొమ్మాల గ్రామానికి చెందిన బదావత్ నవ్య ప్రసూతి కోసం ఈనెల 5న సీకేఎం దవాఖానలో చేరింది. వైద్యులు 7న శస్త్రచికిత్స చేయగా అబ్బాయి పుట్టాడు. శిశువు ఉమ్మ నీరు, విసర్జితాలను మింగినట్లు గుర్తించి, ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడే చికిత్స పొందుతూ శిశువు మృతిచెందింది. దీంతో శిశువు మృతదేహంతో సీకేఎం దవాఖాన వద్ద కుటుంబసభ్యులు ఆందోళన చేపట్టారు. అడ్మిషన్ తీసుకున్న వెంటనే శస్త్రచికిత్స చేస్తే శిశువు ప్రాణాలు దక్కేవని, వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే మృతిచెందినట్లు ఆరోపించారు. ఇంతేజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ చేరుకొని బాధిత కుటుంబసభ్యులను శాంతింపజేశారు. తల్లి ఆరోగ్య పరిస్థితిని నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.

స్వగ్రామానికి మాజీ మావోయిస్టు మంజుల

గ్రామస్తులతో మాజీ మావోయిస్టు కోడి మంజుల

ఖానాపురం, డిసెంబర్ 9 : ఇరవై ఏళ్లకు పైగా అజ్ఞాత జీవితం గడిపి ఇటీవల వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయిన బుధరావుపేటకు చెందిన కోడి మంజుల సోమవారం స్వగ్రామానికి వచ్చింది. విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలను సందర్శించింది. ఆమెను పలువురు బంధువులు, గ్రామస్తులు కలిశారు. ఆరోగ్య పరిస్థితి, ఉద్యమం నాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. షేక్‌లాల్‌పాషా, పసునూరి వెంకన్న, చెడుపాక రామస్వామి, కొమ్ము అయిలయ్య, ఎడెల్లి రమేశ్, లావుడ్య ఫకుర్, బొల్లం హరీశ్ పాల్గొన్నారు.

శివలింగం స్తూపాన్ని పరిశీలించిన పురావస్తు శాఖ

విగ్రహాన్ని పరిశీలిస్తున్న పురావస్తు శాఖ అధికారులు

ఖిలావరంగల్, డిసెంబర్ 9: శివనగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో ఆదివారం బయటపడిన శివలింగం స్తూపాన్ని సోమవారం రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు పరిశీలించారు. ఒకరు చాళుక్యులకు సంబంధించిన శాసనం అని, మరొకరు కాకతీయులదని ఎవరికి తోచినది వారు చెప్పి వెళ్లిపోయారే తప్పా దాని సంరక్షణ గురించి పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కోట చుట్టూ అక్కడక్కడా విసిరివేసినట్లు పడి ఉన్న శిల్పాలనే పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

బిగ్‌బాస్ ఫైనల్‌కు ఓరుగల్లు యువకుడు

నబీల్ ఆఫ్రిది

పోచమ్మమైదాన్, డిసెంబర్ 9 : బిగ్‌బాస్ సీజన్-8లో ఓరుగల్లు యువకుడు ఫైనల్‌లిస్టు (టాప్ 5) చేరుకున్నాడు. బిగ్‌బాస్ రియాలిటీ షోలో 14 వారాల పాటు హౌస్‌లో దూసుకెళ్తున్న యువకుడు గెలుపు దిశలో ఉండాలని ఓరుగల్లు ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లల్లో బిగ్‌బాస్‌లో విజయం సాధించాలని యూత్ బ్యానర్లు కట్టి హంగామా చేస్తున్నారు. హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ రాఘవేందర్‌నగర్ కాలనీకి చెంది న నబీల్ ఆఫ్రిది సెప్టెంబర్ 1 నుంచి బిగ్‌బాస్‌లోకి వెళ్లడానికి అవకాశం లభించింది. ప్రేక్షకుల ఆదరాభిమానాలతో ఏకంగా 14 వారాల పాటు ముందు వరుసలో ఉంటూ టాప్-5కి చేరుకున్నాడు. వచ్చే ఆదివారం జరిగే ఫైనల్‌లో విజయం సాధించి, ఓరుగల్లు కళావైభవాన్ని చాటాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. బిగ్‌బాస్‌లో తమ బిడ్డ ప్రేక్షకుల అండతో గెలిచి తీరుతాడని తల్లిదండ్రులు నజ్మ నుస్రత్-మహ్మద్ షౌకత్ అలీ నమ్మకంతో ఉన్నారు.

పీటీసీలో ప్రీ ప్రమోషనల్ కోర్సు శిక్షణ

కరీమాబాద్, డిసెంబర్ 9 : మామునూరులోని పోలీస్ శిక్షణ కళాశాలలో సోమవారం ప్రీ ప్రమోషనల్ కోర్సు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. తెలంగాణలోని 28 జిల్లాల నుంచి దాదాపు 813 మంది ఉద్యోగులు ప్రీ ప్రమోషనల్ కోర్సు శిక్షణకు హాజరయ్యారని, 6 వారాల పాటు జరిగే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పీటీసీ ప్రిన్సిపాల్ పూజ సూచించారు. కార్యక్రమంలో పోలీస్ శిక్షణ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

హనుమకొండ కాళోజీ విగ్రహం వద్ద పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతిని పెంపొందించాలి

పోచమ్మమైదాన్, డిసెంబర్ 9 : ఆధునిక రాజ్యాంగాన్ని రాసుకుని ఏడున్నర దశాబ్దాలు దాటినప్పటికీ మన దేశంలో మత ప్రసక్తిలేని, రాజ్య పాలనను ఇంకా ఏర్పాటు చేసుకోలేకపోయామని సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం బాధ్యులు కాత్యాయనీ విద్మహే, మెట్టు రవీందర్ అన్నారు. ఈ నెల 14న లౌకిక ప్రజాస్వామిక జీవన సంస్కృతి ఇతివృత్తంగా మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్ర మహాసభల పోస్టర్లు, కరపత్రాలను సోమవారం హనుమకొండ కాళోజీ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. కవులు, రచయితలు అంపశయ్య నవీన్, పొట్లపల్లి శ్రీనివాసరావు, కోడం కుమారస్వామి, గంగాధర్, బిల్ల మహేందర్, వీర బ్రహ్మాచారి, అనిశెట్టి రజిత, విద్యావతి, రాథోడ్, శ్యామల, జయంత్, పాణి, సదాశివ్, వెంగల్‌రెడ్డి డాక్టర్ వెంకట్రావ్ పాల్గొన్నారు.

నేడే చూడండి
అంజలి
70 ఎంఎం ఎ/సి- సికింద్రాబాద్
11.15,2.15,6.15,9.15

ఈ నెల 13న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

AMB ఎఎంబి - గచ్చిబౌలి	Cinepolis ఎఎఎ - అమీర్‌పేట్	Cinepolis లక్ష్మీకళ - మూసాపేట్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్	Cinepolis సుధ - శాలిబండ	ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	INOX అపర్ణ పినిమాస్ - నల్లగండ్ల	ASIAN పీవీఆర్ ప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్	INOX మీరజ్ పినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి	INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి	INOX మీరజ్ పినిమాస్ - చందానగర్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ	INOX రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	INOX పత్మనెక్లెస్ మాల్ - కూకట్‌పల్లి	INOX లక్ష్మీనరసింహా - మియాపూర్
PVR పివిఆర్ - మూసారంబాగ్	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్	AMB బిజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి	AMR ఎఎంఆర్ - మౌలాలి	TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ	MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్	CINE MART పీవీమార్ట్ - ఆర్.సి.పురం
PVR PRISM మాల్ - గచ్చిబౌలి	MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి	ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	JP జెపి ఎ/సి - చందానగర్
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్	
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS LLP

మలయాళంలో సూపర్ హిట్ సాధించిన చిత్రం
తెలుగులో ఈ నెల 13న బ్రహ్మాండమైన విడుదల

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
లక్ష్మీకళ - మూసాపేట్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
తాళ్ళూరి - ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	ASIAN పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్	Cinepolis సుధ - శాలిబండ	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్ల